# తల్లిని హతమార్చిన తాగుబోతు కొడుకు

➤ వివరాలు 03లో..



www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 24, ఆగస్ట్ 2024 పేజీలు: 04

# కొడుకులు సాదరు.. ఆస్తి అమ్మనివ్వరు

## న్యాయం చేయాలని ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు..



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వృద్ధాప్యంలో వయసు పైబడి, పక్షవాతంతో బాధపడుతున్న తమను కనిపించిన కొడుకులు సాదడం లేదని తమకు ఉన్న ఒక్కగా నొక్క ఇంటి స్థలాన్ని అమ్ముకుంటామంటే అడ్డుకుంటున్నారని ఆర్డీవోకు మొర పెట్టుకున్న వైనం శుక్రవారం చోటుచేసుకుంది. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన కొత్త కాపు రామ్ రెడ్డి అనసూయమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరికీ పెళ్లిలై ఎవరికివారు సంసారాలు చేసుకుంటూ తల్లిదండ్రులను పోషించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామ్ రెడ్డి తన కష్టార్జితంతో కొనుగోలు చేసిన 17 ఎకరాల 17 గుంటలను కుమారులు అమ్ముకోగా ఇంటి స్థలంతో పాటు 13 గుంటల స్థలం మిగిలింది. ఈ క్రమంలో రామ్ రెడ్డికి పెద్ద కుమారుడు చనిపోగా ఇంకా ఇద్దరు కుమారులు పెద్ద కోడలు ఉన్నప్పటికీ వారి బాగోగులు చూసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. రామ్ రెడ్డికి గతంలో లివర్ ఆపరేషన్ కావడంతోపాటు ఇటీవల పక్షవాతం వచ్చి మంచానికే పరిమితం కావడంతో ఆసుపత్రి ఖర్చులు పెరిగి అప్పు చేయాల్సి వచ్చింది. కుమారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో కూతురు పద్మ అప్పులు చేసి తల్లిదండ్రుల పోషణ చూసుకుంటూ ఉండడంతో తెచ్చిన అప్పులు తిరిగి కట్టేందుకు ఇంటితో పాటు స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నం చేస్తుంటే కుమారులు అడ్డుకుంటున్నారని తమకు మీరైనా న్యాయం చేయాలని శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు.





DAILY EARNINGS STATEMENT OF THORRUR DEPOT

| E | EARNINGS | KMS | EPK | OR | VU |
|---|---|---|---|---|---|
| 024 | 2750685 | 39580 | 69.5 | 114 | 400 |
| 024 | 3053389 | 42737 | 71.45 | 117 | 427 |
| 024 | 3885747 | 44910 | 86.52 | 142 | 449 |
| 024 | 3244595 | 41667 | 77.87 | 128 | 421 |
| L | 12934416 | 168894 | 76.58 | 126 | |


## వరంగల్ రీజియన్‌లో ప్రథమ స్థానం

- స్టేట్ వైస్ కార్పొరేషన్‌లో ఏడో స్థానం దక్కించుకున్న తొర్రూరు డిపో
- డిపో మేనేజర్ వి.పద్మావతి

2వ పేజీలో..

## అంతా బురదమయం

2వ పేజీలో..



## నిండు ప్రాణాన్ని బలి తీసుకొని.. తప్పును కప్పిపుచ్చుకోవడానికి

# మావోయిస్టు పార్టీ నాయకుల మాయమాటలు

భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్): అమాయకురాలైన బండి రాధాఏనీల్సో ను అతికిరాతకంగా చంపి చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివారులో మృతదేహాన్ని రోడ్డుపై పడవేసిన మావోయిస్టు పార్టీ నాయకులు వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెబుతూ పత్రికా ప్రకటనలు చేయడం వారి క్రూరత్వానికి నిదర్శనంగా కనబడుతుంది. ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో ఒక విలువైన జీవితాన్ని గడపాలనుకున్న రాధాను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని ఆమె భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసి చివరికి జీవితాన్నే లేకుండా చేసిన మావోయిస్టు పార్టీ నాయకులకు మానవత్వమే లేదనేది ఈ విషయం ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. దళితురాలైన రాధా అనతికాలంలోనే పట్టుదలతో తమ పార్టీలో నాయకత్వం వహించే స్థాయికి చేరిందని పొగుడుతున్నారు కదా ! అలాంటప్పుడు చంపవలసిన అవసరం ఏమి ఉంది ?ఆమెను అతికిరాతకంగా చంపేసి, తప్పును కప్పిపుచ్చుకోవటానికి పోలీసులు భాధ్యత వహించాలని ప్రకటన విడుదల చేయడం ఎంతవరకు సమంజసం? తమ సొంత పార్టీ చేతిలోనే హత్యకు గురైన రాధాను శారీరకంగా,మానసికంగా ఇబ్బందులకు గురిచేసి,ఆమెను లైంగికంగా వేధిస్తూ,కులం పేరుతో దూషించి,చిత్రహింసలకు గురి చేశారని ఆమె సోదరుడు కూడా ఆరోపించారు.ఆమెను చంపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, దారుణంగా చంపి, బాధ్యతలు నెరవేర్చామంటున్నారు.అదీగాక తనే మరణశిక్షను అంగీకరించిందన్నారు.ఆమె అంగీకరిస్తే వీళ్ళు చంపేయడమేనా? చాలా నిర్లక్ష్యంగా,నిస్సిగ్గుగా ప్రకటనను విడుదల చేశారు.తమ స్వార్థ ప్రయోజనాల కోసం అమాయకులైన యువతీయువకులను పార్టీలోకి చేర్చుకొని వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారు.పీడిత ప్రజల పక్షాన పోరాడుతున్నామని చెబుతూనే వారిని బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని చిత్రహింసలకు గురి చేస్తున్న మావోయిస్టు పార్టీ ప్రజలలో ఎప్పుడో ఆదరణ కోల్పోయింది.తమ ఉనికిని చాటుకోవడానికి లొంగిపోవడానికి సిద్ధమైన అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటూ అకృత్యాలకు పాల్పడుతున్నారు.మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన రాధా లాంటి దళిత మహిళను పోలీస్ ఇన్ఫార్మర్ అని ముద్రవేయడం అగ్రనాయకుల నీచమైన ఆలోచనలకు నిదర్శనం.తమ కూతురిని బలవంతంగా తీసుకెళ్లి మావోయిస్టు పార్టీలోకి చేర్చుకున్నారని రాధా తల్లి పల్లెపాటి పోచమ్మ 2022 జనవరిలో విశాఖపట్నం జిల్లా,పెద్దబయలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి విషయంలో తేదీ 03.01.2022న 01/2022 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.కేవలం నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు విలాసవంతమైన జీవితాలను గడపడానికే అమాయకులైన ఆదివాసి ప్రజలను బానిసలుగా మార్చుకుని,వారిని అభివృద్ధికి దూరం చేస్తూ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు,యువత, మహిళలు,మేధావులు,షెడ్యూలు కులాల,షెడ్యూలు తెగల ప్రజాసంఘాలు ఈ అనాగరికమైన హత్యను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది.




## వరంగల్ రీజియన్‌లో

# ప్రథమ స్థానం

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 23: రాఖీ పండుగ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 17వ తారీకు నుంచి 20వ తారీకు వరకు తొర్రూర్ డిపో నందు అదనపు ట్రిప్పులు తిప్పడం ద్వారా డిపో కి అత్యధిక ఆదాయం సమకూర్చడం జరిగిందని తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తేదీ 19- 8-2024 రోజు సుమారుగా 40 లక్షల ఆదాయంతో 142 ఆక్యుపెన్సీ రేషియాతో బస్సుల్లో నడపడం ద్వారా తొర్రూర్ డిపోకు వరంగల్ రీజియన్ డిపోలలో ప్రథమ స్థానం స్టేట్ వైస్ కార్పొరేషన్ లో ఏడవ స్థానం దక్కిందని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగులు కండక్టర్లు, డ్రైవర్లు సూపర్వైజర్లు అందరూ తమ యొక్క బాధ్యతను నిర్వర్తిస్తూ కలిసికట్టుగా పనిచేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు.

# అంతా బురదమయం

- కద్బల్ లక్ష్మణ్ నాయక్ తండాకు వెళ్లే దారి బురదమయంగా
- అధికారులు మారుతున్న రోడ్డు మాత్రం అలాగే ఉంది
- సారు కానుకరించి మా తండా రోడ్డు బాగుచేయ్యండి

సిర్గాపూర్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆగస్ట్ 23: సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్బల్ నుండి లక్ష్మణ్ నాయక్ తండాకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. వర్షం కురిస్తే అడుగు పెట్టడానికి కష్టంగా వాహనాలు పనుల నిమిత్తం గ్రామానికి రావాలంటే చాలా ఇబ్బంది కరంగా గుంతల్లో నీళ్ళు నిండి నడవలేని దుస్థితి ఏర్పడిందని తండా వసూలు వాపోయారు. కద్బల్ గ్రామానికి సరుకుల కోసం, ఇతర పనుల నిమిత్తం, పాఠశాలకు రావాల్సిన విద్యార్థులు కాలినడకన రావాలంటే మోకాళ లోతు గుంతలు ఏర్పడి నీటితో నిండి బురదకరంగా మారి చాలా ఇబ్బంది కలుగుతుందని, అధికారులు స్పందించి మరమ్మతు చెయ్యాలని తండా వసూలు, పాఠశాల విద్యార్థులు, వాహన దారులు, రైతులు వాపోయారు.



# ప్రతి వారం ఫిజియోథెరపీ క్యాంప్‌ను దివ్యాంగులు సద్వినియోగపరుచుకోవాలి

అశ్వారావుపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 23: ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలి అని ఐఈఆర్పీలు, ఫిజియోథెరపీ వైద్యురాలు తెలిపారు. అశ్వారావుపేట స్థానిక పట్టణంలోని భవిత సెంటర్ నందు ఫిజియోథెరపీ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతివారం నిర్వహించే ఫిజియోథెరఫీ క్యాంపును దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పి డి రామారావు, వైద్యురాలు, తదితరులు పాల్గొన్నారు.



# పొదెం వీరయ్యకు ఘన సన్మానం

**సన్మానం చేసిన పాల్వంచ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల రమేష్**

పాల్వంచ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 23: తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పొదెం వీరయ్యకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ పాల్గొని పొదెం వీరయ్య నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతు రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వన్నె తెచ్చేలా వ్యవహరిస్తారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ భాగం అడవులే ఉన్నాయని అడవుల్లో పండ్ల మొక్కలు పెంచితే గ్రామాల్లోకి కోతులు రాకుండా ఉంటాయని అన్నారు.

## సింగరేణి ఉపాధ్యాయుడిపై

# సస్పెన్షన్ వేటు


- ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటాం
- జీఎం(ఎడ్యుకేషన్) వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 23: కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నేపథ్యంలో అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీసుల అదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) బి.నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెన కాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలికలు, వారి తల్లిదం డ్రులకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరి స్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి సతీమణి ఆశీర్వాదం

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 23: నగరంలోని బురహాన్ పురానికి చెందిన కొండపల్లి ఉపేందర్ రెడ్డి కుమార్తె వివాహం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి హాజరై నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.



## మూడవ స్థానం సంపాదించిన బలరామ్ ట్రైనర్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్ )ఆగస్ట్ :23

ఐ సి ఆన్ ఇండియా నిర్వహించిన జిమ్ బాడీ ఫిట్నెస్ , మెన్స్ ఫిట్నెస్స్ క్యాటగిరీ కంపిటేషన్ లో మూడవ స్థానం సాధించిన బలరామ్ ట్రైనర్ వినోద్ లను సంగారెడ్డి మ్మెల్యే చింత ప్రభాకర్ గారు అపర్ణశివ్రజపాటిల్ గారు మున్సిపల్ చైర్ ప్రెసిన్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చింత గోపాల్ గారు అభినందించారు. కార్యక్రమంలో సదాశివపేట మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, బరాడి శివ, సాయిరాం, రఘు ప్రసాద్ , పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పలపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటేష్...

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 23:



వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలనే సదుద్దేశంతో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్లు అఖిల్, అనిల్ లు గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ప్రజలకు బిపి, షుగర్ టెస్టులు చేసి 416 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన పడిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వర్షాకాలం సీజన్లో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య గౌడ, సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, నూనె రాఘవేందర్, బొల్లి కృష్ణ, ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసయ్య, పాపి రెడ్డి, మండల్ కృష్ణయ్య, రేణు రెడ్డి, నాగరాజు, చెన్నయ్య, బుచ్చిబాబు, అంజయ్య, భాస్కర్, శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ డి జి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





### సాంప్రదాయానికి ప్రతీక పండుగలు : గుడిపాటి కోటయ్య

మిర్యాలగూడ, ఆగష్టు 23 (నేటి ఫోకస్ న్యూస్)

మిర్యాలగూడ పట్టణం యస్ ఆర్ డి జి ఉన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుట్టల శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని శ్రీ కృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియ జేయవలసినటువంటి బాధ్యత నేటి తరం మీద ఉన్నదని, ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకురావడమే ఉట్లు కొట్టే సాంప్రదాయమని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ హిందువులు అత్యంత వైభవంగా జరుపుకునే పండగలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఒకటి. ఈ పర్వదినాన్నే కృష్ణాష్టమి, అష్టమి రోహిణి, గోకులాష్టమి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. విష్ణు మూర్తి పది అవతారాల్లో 8వ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీ కృష్ణుడిగా జన్మించాడని పురాణోక్తి ఏటా శ్రావణ మాసం కృష్ణ పక్షంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో గోపాలుడి జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, జొన్నలగడ్డ సాయి, పబ్బతి కోటయ్య, ప్రజాపిత బ్రహ్మకుమారి, బాధ్యులు రాధా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిని హత్య చేసిన.. తగుబోతు తనయుడు

ఫోకస్ న్యూస్ కుత్బుల్లాపూర్ ఆగస్ట్:23



మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ బ్యాంకు కాలనీ లో ఘటన తగుడుకి బానిసైన తనయుడు ని భార్య వదిలించుకుని వెళ్లిపోయింది నిత్యం మత్తులో ఉన్న కొడుకుని మందలించిన పాపానికి కడతేర్చిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుత్బుల్లాపూర్ లో (యాదమ్మ 64) అనే వృద్ధమహిళ కొమరుడు వేణు నివాసం ఉంటున్నారు వేణు తాగుడుకి బానిస కావడంతో కట్టుకున్న భార్య కూడా వదిలి వెళ్లిపోయింది. బుధవారం రాత్రి యాదమ్మ శరిరం పై ఉన్న గాయాలతో పడిఉండడంతో బందువులు పోలీసుకు సమాచారమిచ్చారు దీ%శీ%తో సంఘట్న స్థలానికి చేరుకున్న పోలీసులు. కొడుకును వేణు మీద అనుమానంతో అదుపోలోకి తీసుకొని విచారించారు. విచారణలో వేణు నిందితుడిగా గుర్తించారు. రోజు తాగుతున్న కొడుకును తల్లి మందలించగా పదునైన డోరు చిలుకుతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె మరణించినట్లు తెలిచ్యారు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన జీడిమెట్ల పోలీస్ సిబంది కేసు నమోదు చేసుకొని దరియప్తు చేస్తున్నారు..

## జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఘనంగా సంబరాలు







### బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో వేడుకలు. జైపాల్ రాకేష్, వాస్వాని దినేష్ ల ఆధ్వర్యంలో ఘన సంబరాలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 23:

అంతరిక్ష ప్రయోగంలో అంచలంచలుగా ఎదిగి భారత కీర్తి పథకాన్ని రెపరెపలాడించిన ఇస్రో, ప్రపంచంలోనే అగ్రగామి అంతరిక్ష రంగా సంస్థగా నిలిచిందని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి పరశురామ్, బిజెపి ఎస్సీ మోర్చా మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రాకేష్ లు అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డులోని సెంటర్ పాయింట్ చౌరస్తాలో నిర్వాహకులు బిజెపి ఎస్సీ మోర్చా మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రాకేష్, ఐటీ సోషల్ మీడియా కంటోన్మెంట్ కన్వీనర్ వాస్వాని దినేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరేపల్లి పరుశురామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరేపల్లి పరశురామ్, జైపాల్ రాకేష్ లు మాట్లాడుతూ... జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా, చంద్రియన్ 3 ల్యాండర్, రోవర్ ను చంద్రునిపై విజయవంతంగా ల్యాండ్ అయి చరిత్ర సృష్టించిందని, భారతీయ ఇస్రో వైజ్ఞానికుల కృషి మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌజన్యంతో చంద్రునిపైకి చంద్రియన్ 3 ని పంపించి, చంద్రునిపై జాతీయ పథకాన్ని ఎగరవేయడం భారత జాతికి గర్వకారణం అని అన్నారు. జైపాల్ రాకేష్ మాట్లాడుతూ... చంద్రుని పైకి చంద్రియన్ 3 వెళ్లి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో %వాదీజ% మోర్చా కంటోన్మెంట్ కన్వీనర్ వెంకటా చారి, అజయ్ గౌడ్, బట్టు శంకర్, మదన్ లాల్ అగర్వాల్, బాలు, సందీప్ జైన్, రవీందర్ రెడ్డి, ఏసూరి శ్రీశైలం, రమేష్, మన్మోహన్, మహిళా మోర్చా సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్లో ప్రసవం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 23:




పురిటి నొప్పులతో బాధపడుతూ ఓ తల్లి అంబులెన్స్ లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని జరిగి న సంఘటన.... మండల కేంద్రానికి చెందిన ఇస్రాత్ బేగం 20 నిండు గర్భిణీ తో ఉండి పురిటి నొప్పులతో శుక్రవారం బాధపడుతూ అమ్రాబాద్ సివిల్ ఆసుపత్రికి రావడం జరిగింది. వైద్య సిబ్బంది పురిటి నొప్పులతో బాధపడుతున్న ఇస్రాత్ బేగం ను పరిశీలించిన అనంతరం 108 అంబులెన్స్ ద్వారా అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే నిండు గర్భవతి ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 108 అంబులెన్స్ లో సిబ్బంది పైలెట్ బషీర్, ఈఎన్టి నాగేష్ లు ఈఅర్ పి డాక్టర్ షర్మిల సూచన మేరకు అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ అయ్యేవిధంగా సిబ్బందికి సలహాలు ఇవ్వడం పట్ల నిండు గర్భిణి అంబులెన్స్ లో ప్రసవం జరిగింది. ఇట్టి విషయంపై నిండు గర్భిణి తో ఇబ్బంది పడుతున్న సిబ్బంది డెలివరీ చేయడం పట్ల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం ప్రకటించారు. 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

# బాడీ బిల్డర్ ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్ టౌన్) ఆగస్టు : 23

ఇటీవల జరిగిన ఐసిఎన్ ( ఇంటర్నేషనల్ కాంపిటీషన్ నెట్వర్క్) వారు ఇటీవల శంషాబాద్ లో ఇండియా లెవెల్లో నిర్వహించిన 60 కేజీల మెన్స్ ఫిట్నెస్ క్యాటగిరి కాంపిటీషన్లో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించిన ఐసి ఎన్ ప్లేయర్ బలరాం ముదిరాజును ఈ రోజు పులిమామిడి రాజు తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. రానున్న రోజులలో గోల్డ్ మెడల్ సాధించాలని, దానికి సంబంధించిన శిక్షణను మరింత పొందాలని, వారికి సూచించడం జరిగింది. బల్ రామ్ కు శిక్షణను అందిస్తున్నటువంటి వాయు ఫిట్నెస్ కోచ్ సెంటర్ వినోద్ ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఇండియా లెవెల్ లో బ్రాంజ్ పథకాన్ని సాధించిన బలరామ్ ముదిరాజ్ ను మరోసారి పులి మామిడి రాజు అభినందనలు తెలియజేశారు.



పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవితంలో ఫిట్నెస్ అవసరమని, ఫిట్నెస్ వలన మన మందరం ఆరోగ్యంగా ఉంటామని, ప్రతి ఒక్కరూ ఉదయం ఏదో రకమైన వ్యాయామం చేయాలని, దీనివలన బాడీ ఫిట్నెస్ పెరుగుతుందని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సజ్జి భాయ్ , నల్ల సాయి కిరణ్, రాగం అనిల్, తాలెల్మా రాము, చిన్న, వెంకట్, సోమ శంకర్ మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.



## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( కల్హేర్ ) ఆగస్టు : 23

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూమయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి.ఆయనతో పాటు మండల తాజా మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, తాజా మాజీ ఎంపీటీసలు అంజయ్య సాగర్, శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, యువత అధ్యక్షులు పండరి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే



## మండల పార్టీ అధ్యక్షుడు హరినారాయణ గౌడ్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి పోకాస్ న్యూస్) ఆగస్టు 23:

రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రూ. 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాని అమ్రాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ సూచన మేరకు ఆనాటి రాష్ట్ర పీసీసీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు మాట ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి నేడు అధికారంలోకి వచ్చిన పది నెలలు గడవక ముందే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపల చేయడం జరిగిందన్నారు. సాంకేతిక లోపం వలన రూ. 2 లక్షల పైబడి ఉన్నవారికి కూడా రేషన్ కార్డు లేకపోయినప్పటికీ ఆధార్ కార్డు అనుసంధానం చేసుకొని కుటుంబంలో రూ. 2 లక్షల ఋణమాఫీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీ కాకుంటే కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహిస్తుందని మన ప్రాంత బిడ్డ అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పలు సందర్భాలలో ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారన్నారు. ๆ ˇతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తప్పుడు హామీలు, వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోస%శీ% చేయడం జరిగిందన్నారు.

ఒక్క గొల్ల కురుమలకైన పూర్తిస్థాయిలో గొర్రెల యూనిట్ జరిగిందా....ఏ ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ వచ్చిందా... గడిచిన 10 ఏళ్ల పరిపాలనలో ఒక్కరికైనా నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేశారా... దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగిందా... మీరు ఇచ్చిన రూ. 1 లక్ష రుణమాఫీ మేనిఫెస్టో పెట్టినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయక వడ్డీలకు కూడా సరిపోలేదని బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ ప్రభుత్వం లో ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కనపెట్టి అధికారం కోల్పోయిన భ్రమ్మలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజల మీకు తగిన గుణపాఠం చెప్తారని గుర్తు చేశారు. నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ప్రజల నుండి అటు రైతు సంఘాలు, రైతుల నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడం వారికి చెంప పెటు లాంటిదని తెలియజేశారు. ఈ ధర్నాలో రైతు రుణమాఫీ అయిన వాళ్లు కూడా పాల్గొనడం చాలా సిగ్గుచేటని వ్యంగంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ముక్రం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి ఖైరత్, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సీనియర్ నాయకులు తిరుమలయ్య, చెన్నకేశవులు, సైదులు, కోటి, హనుమంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఇదా వారి సహకారంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

### - సైకాలజిస్ట్ శ్రీనివాస్...

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 23:



ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పందన ఇదా వారి సహకారంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో సైకాలజిస్ట్ శ్రీనివాస్ తో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై సంపూర్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అమ్రాబాద్ పదర మండలాల నుండి హై స్కూల్, కేజీబీవీ, కాలేజీ విద్యార్థులు వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, కాలేజీ ప్రిన్సిపాల్, కేజీబీవీ ఎస్ ఓ లతోపాటు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.